క్లుప్తంగా

హక్కులపై వృద్ధులకు అవగాహన



మాట్లాడుతున్న జూనియర్‌సివిల్ జడ్జి మణి

సరుబుజ్జిలి: వృద్ధులకు వారి హక్కులు, సంక్షేమంపై అవగాహన కలిగి ఉండాలని ఆమదాలవలస జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి అన్నారు. రొట్టవలస గ్రామంలో శనివారం వృద్ధులు- హక్కులు- సంక్షేమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వృద్ధుల సంక్షేమాన్ని కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సమావేశంలో ఏజీపీ సీపాన గోవిందరావు, న్యాయవాదులు తమ్మినేని అన్నంనాయుడు, పైడి వరహానర్శింహం, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

రావాడకు ఉత్తమ సేవా కార్యకర్త అవార్డు



అవార్డు అందుకుంటున్న వెంకటరావు

సరుబుజ్జిలి: బురిడివలస గ్రామానికి చెందిన అఖిలభారత జాతీయ మానవహక్కుల సంఘం సభ్యుడు, దళితనేత రావాడ వెంకటరావుకు న్యూలైఫ్ యూనివర్సిటీ (హైదరాబాద్) తరఫున జిల్లా అంబేడ్కర్ అవార్డును అందుకున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శనివారం జరిగిన కార్యక్రమంలో యూనివర్సిటీ చైర్మన్ జోషప్ పాలంగి, ప్రతినిధులు డాక్టర్ బిషప్‌పాల్, రమేష్‌బాబు నుంచి అవార్డును తీసుకున్నారు. వెంకటరావును క్రైస్తవ మ్యారేజ్ జిల్లా రిజిస్ట్రార్ ప్రత్తిపాటి ప్రసాదరావు, పలువురు అభినందించారు.

జాడుపల్లిలో సురక్ష వైద్య శిబిరం



వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో చంద్రకుమారి

మెళియాపుట్టి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో చంద్రకుమారి అన్నారు. జాడుపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఆమె సందర్శించారు. ప్రజలకు ప్రభుత్వం ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తుందన్నారు. వైద్యులు పావని, హేమంత లక్ష్మి, కార్యదర్శి శివాజీ, పలువురు ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

జగనన్న కాలనీలో విద్యుత్ లైన్ల ఏర్పాటు



ప్రహరాజపాలెం ఒకటో లేఅవుట్‌లో ట్రాన్స్‌ఫార్మర్ కోసం స్తంభాన్ని సిద్ధం చేస్తున్న సిబ్బంది

పాతపట్నం: మండల కేంద్రంలోని ప్రహరాజపాలెంలోని నాలుగు జగనన్న లేఅవుట్‌లకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మన్లు, స్తంభాలు ఏర్పాటు చేసే పనులు చేపడుతున్నామని ఇన్‌చార్జి ఏఈ బి.రమేష్ శనివారం తెలిపారు. జగనన్న కాలనీలకు ఉచితంగా విద్యుత్ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. జగనన్న కాలనీలో విద్యుత్ స్తంభాలు, లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటును పైలట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం తీసుకుందన్నారు.

స్వేచ్ఛా నృత్య తరంగిణి కళాకారుల ప్రతిభ



అవార్డులు అందుకుంటున్న నాట్యాలయం నిర్వాహకులు

ఇచ్ఛాపురం: పట్టణానికి చెందిన స్వేచ్ఛా నృత్య తరంగిణి నాట్యాలయం స్టార్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో పేరు నమోదుచేసుకుందని నాట్యాలయం అధ్యక్షుడు కె.గోవిందరావు తెలిపారు. హైదరాబాద్‌లో సాంస్కృతిక కళాధార, బాలా త్రిపురసుందరి నృత్య కళానిలయాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కళాతరంగిణి నాట్యవాయిద్య సంగీత కళాప్రదర్శనలో నాట్యకారులు కుమార్, వర్షిత, తేజశ్రీ, జ్ఞానేశ్వరి, ఉపాషన, లావణ్య, అనుశ్రీ, లాస్య, శ్రీవల్లిక, రోషిణి, సాయిదీపన్విత, కావ్యశ్రీలు నాట్యఅవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా నాట్యాలయం పేరును స్టార్‌బుక్ ఆఫ్ రికార్డులో నమోదు చేశారు.

సిద్ధం సభకు తరలిన జనం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గ పరిధి నంగివలస వద్ద శనివారం జరిగిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని 'సిద్ధం' సభకు తరలివెళ్లాయి. ఆమదాలవలస, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల పరిధిలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బస్సుల్లో ఉత్సాహంగా వెళ్లారు. బస్సులన్నీ కార్యకర్తలతో నిండుగా కనిపించాయి. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి తామంతా కృషిచేస్తామని ఈ సందర్భంగా కార్యకర్తలు చెప్పారు.



సరుబుజ్జిలి: మండలకేంద్రం నుంచి సిద్ధం సభకు బయలుదేరిన నాయకులు



ఎల్.ఎన్.పేట: భీమిలి సభకు తరలివెళ్తున్న నాయకులు, ప్రజా ప్రతినిధులు



కొత్తూరు: మండల కేంద్రం కొత్తూరు నుంచి తరలిన పార్టీ శ్రేణులు



నరసన్నపేట భీమిలి సభకు వెళ్తున్న నరసన్నపేట పట్టణ నాయకులు



నరసన్నపేట: సభకు వెళ్తున్న ఉర్లాం ప్రాంత నాయకులు



సారవకోట: అలుదు పంచాయతీ నుంచి బస్సులో బయల్దేరిన పార్టీ శ్రేణులు



సారవకోట: గుమ్మపాడు సచివాలయ పరిధి నుంచి బయల్దేరిన కార్యకర్తలు



ఆమదాలవలస రూరల్: గాజులకొల్లివలస నుంచి బయలుదేరిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు



ఆమదాలవలస రూరల్: వెదుళ్లవలస గ్రామం నుంచి వెళుతూ..



కొత్తూరు: మెట్టూరు నుంచి బయలుదేరిన బస్సుకు పార్టీ జెండాను ఊపి ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ



కొత్తూరు: బలద గ్రామం నుంచి వెళ్తున్న పార్టీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు



కొత్తూరు: మెట్టూరు బిట్-1 ఆర్‌ఆర్ కాలనీ నుంచి పార్టీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వెళ్తున్న నాయకులు



బూర్జ పెద్దపేట పంచాయతీ నుంచి టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు ఆధ్వర్యంలో బయలు దేరిన నాయకులు



బూర్జ: తోటవాడ పంచాయతీ నుంచి మండల సచివాలయ కోఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు ఆధ్వర్యంలో బస్సులో నాయకులు



ఆమదాలవలస: మున్సిపాలిటీ నుంచి సిద్ధం సభకు బయల్దేరిన పట్టణ వాసులు, యువకులు



హిరమండలం: హిరమండలం నుంచి తరలివెళ్తున్న పార్టీ శ్రేణులు

జిల్లాస్థాయి పోటీల్లో సత్తాచాటాలి



క్రికెట్ క్రీడాకారులను అభినందిస్తున్న నాయకులు

కొత్తూరు: నియోజకవర్గస్థాయి 'ఆడుదాం-ఆంధ్రా' క్రీడా పోటీల్లో ప్రతిభకనబర్చి జిల్లాస్థాయికి ఎంపికైన క్రీడాకారులు అక్కడ కూడా సత్తాచాటి రాష్ట్రస్థాయి పోటీలకు దూసుకుపోవాలని నాయకులు అన్నారు. పాతపట్నం నియోజకవర్గస్థాయి పోటీల్లో భాగంగా మెళియాపుట్టి మండలం పెద్దమండి ఆశ్రమ పాఠశాల మైదానంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో కొత్తూరు మండలం కుంటిభద్ర గ్రామ సచివాలయం క్రికెట్ జట్టు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైంది. దీంతో కుంటిభద్ర గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ అగతమూడి పావని, పంచాయతీ కార్యదర్శి బట్టు, వైఎస్సార్‌సీపీ నాయకుడు అగతమూడి రంజిత్‌లు క్రీడాకారులను శనివారం అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడారంగానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. గ్రామీణ క్రీడాకారులు తమ ప్రతిభను కనబర్చేందుకు నిర్వహిస్తున్న 'ఆడుదాం-ఆంధ్రా'పోటీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీడీ ఆర్‌వీ రమణ

కొత్తూరు: రానున్న రోజుల్లో ప్రతిరైతు తమ భూమిలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలను సాగు చేసేలా ప్రోత్సహించాలని ఐటీడీఏ ఎస్‌ఎఫ్‌ఏ ముసలయ్య, ఏపీడీ ఆర్‌వీ రమణ అన్నారు. స్థానిక ఎంఎంఎస్ భవనంలో కొత్తూరు వ్యవసాయ డివిజన్ పరిధిలోని సిబ్బందితో ప్రకృతి వ్యవసాయం సాగుపై శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాగు చేస్తున్న రైతులు పెరుగుతున్నప్పటికీ సాగువిస్తీర్ణం పెరగడం లేదన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న బీడు భూములను సాగులోకి తీసుకువచ్చేలా చూడాలన్నారు. గిరిజనులు ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న పసుపు, కందులు, పైనాపిల్‌లతో పాటు పలు పంటలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. ప్రాసెసింగ్ సెంటర్లు కావాల్సిన వ్యక్తులు ఏపీఎంలకు సంప్రదించాలని చెప్పారు. సమావేశంలో ప్రకృతి వ్యవసాయం స్థానిక సబ్ డివిజన్ మాస్టర్ ట్రైనీ ఎస్.సూర్యనారాయణ, ఎంపీఎం జనార్దనరావు, సీసీలుతో పాటు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

'ఆ సమావేశాన్ని బహిష్కరిస్తాం'

జలుమూరు: చిన్నదూగాంలో వచ్చేనెలలో జరగనున్న లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వార్షికోత్సవంపై చర్చించేందుకు ఆదివారం నిర్వహించనున్న సమావేశాన్ని తాము బహిష్కరిస్తున్న గరీబ్ గైడ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు భార్గవి తెలిపారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. సమావేశానికి హాజరు కావాలని దేవదాయశాఖ నుంచి తమకు ఆహ్వానం అందిందని చెప్పారు. అయితే దేవదాయశాఖ ఆస్తులు పరిరక్షించకుండా, కనీసం ఆక్రమణలపై దృష్టి పెట్టలేని అధికారులు ఇలాంటి సమావేశాలు నిర్వహించడం ఎందుకని ఆమె ప్రశ్నించారు.

విస్తారంగా రబీ పంటల సాగు



జొన్నవలసలో సాగులో ఉన్న చోడిచేను

ఆమదాలవలస రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో రబీ పంటలను రైతులు విస్తారంగా సాగు చేస్తున్నారు. రామచంద్రాపురం, జొన్నవలస, సైలాడ, దూసి, తమ్మయ్యపేట, కొత్తవలస, చీమలవలస గ్రామాల్లో రాగులు, మొక్కజొన్న, నువ్వుల పంటలను సాగుచేసే పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. పంటలకు అనుకూలంగా కాలువల నుంచి నీటిని పుష్కలంగా విడుదల చేయడంతో పలు పంటలను సాగు చేస్తున్నట్లు రైతులు చెబుతున్నారు.

ఏపీటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక



ప్రమాణం చేస్తున్న కార్యవర్గ సభ్యులు

జలుమూరు: జలుమూరు మండల శాఖ ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం జరిగినట్లు అధ్యక్షుడు మెండ రామారావు తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా ఆనెం శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా పి.ఈశ్వరరావు, పి.చంద్రభూషణరావు, కె.రమాదేవి, కార్యదర్శులుగా పి.సూర్యనారాయణ, టి.అనిల్‌కుమార్, బి.కేశవరావు, కె.భాగ్యలక్ష్మి, జిల్లా కౌన్సిలర్స్‌గా బి.సింహాచలం, కె.నాగరాజు, పి.నాగరాజు, బి.శంకరరావు, ఎల్.విజయలక్ష్మి, బి.అప్పయ్యలు ఎన్నికయ్యారు. వీరతో ప్రతినిధులు ప్రమాణం చేయించారు.

ఎలక్ట్రీషన్ డేగా గుర్తింపు ఇవ్వాలి



ర్యాలీ చేస్తున్న దృశ్యం

ఆమదాలవలస: ఎలక్ట్రీషన్ డేగా జనవరి 27వ తేదీని గుర్తించాలని ప్రైవేట్ ఎలక్ట్రికల్ యూనియన్ నాయకులు చిన్నారావు, శ్రీనివాసరావు కోరారు. ఆమదాలవలస పట్టణంలోని పాలపోలమ్మ గుడి వద్ద నుంచి మెయిన్ రోడ్డు మీదుగా గాంధీ విగ్రహం వరకు శనివారం ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనవరి 27వ తేదీన థామస్ అల్వా ఎడిసన్ విద్యుత్ బల్బును కనుగొన్న రోజు కనుక ఎలక్ట్రీషన్ డే గా గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. అలాగే సబ్సిడీపై పనిముట్లు కల్పించాలని, గుర్తింపు పొందిన ఎలక్ట్రీషియన్లకు 60 సంవత్సరాలు దాటితే పింఛన్ సదుపాయం కల్పించాలని కోరారు. యూనియన్ నాయకులు హరిబాబు, గున్నయ్య, ఫకీర్ నాయుడు, రామారావు. సలీం, రవి, తేజ పాల్గొన్నారు .

వైఎస్సార్ ఆసరాతో మహిళలకు లబ్ధి

ఆమదాలవలస రూరల్: వైఎస్సార్ ఆసరా పథకంతో మహిళలకు మేలు జరుగుతుందని వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం కూర్మారావు అన్నారు. మండలంలో 934 సంఘాలకు 9,354 మంది లబ్ధిదారులకు రూ. 26.72 కోట్లు ఆసరా నిధులు విడుదల చేసినట్లు శనివారం తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ క్యాలండర్ ప్రకారం నాలుగవ విడతగా ఆసరా నిధులు విడుదల చేయడంతో గ్రామాల్లో వారోత్సవాలను నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.

పరిమళించిన మానవత్వం

ఇచ్ఛాపురం: పట్టణంలోని రామలింగేశ్వరాలయం ఆవరణలో భిక్షాటన చేస్తూ జీవించిన సిబోకుమార్ బాబా అనే సాధువు శనివారం మృతిచెందడంతో స్థానిక యువత, హెచ్‌సీ రామారావు కలిసి సంప్రదాయబద్ధంగా దహన సంస్కారాలు పూర్తి చేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బి.జగన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్రకుమార్, రాజు, రంగా తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ యోధుల చరిత్ర వెలికితీయాలి

పలాస: విస్మృతికి గురైన కళింగసీమ ఆదివాసీ యోధుల చరిత్రను వెలికితీయాలని రచయిత, పరిశోధకుడు బద్రి కూర్మారావు చెప్పారు. విజయనగరం కేంద్రీయ గిరిజన విద్యాలయంలో రెండు రోజుల పాటు జరిగిన రైటింగ్ ఆఫ్ ట్రైబల్ హిస్టరీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సెమినార్‌లో పలాస మండలం రంగోయి గ్రామానికి చెందిన బద్రి కూర్మారావు పాల్గొని పత్ర సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళింగసీమలో బ్రిటీషర్లను ఎదిరించి అసువులు బాసిన కొర్ర మల్లయ్య, తాత్రాజుల చరిత్ర ఇంతవరకు వెలుగులోకి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విజయనగరం కేంద్రీయ విద్యాలయానికి కొర్ర మల్లయ్య పేరు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. అండమాన్ జైలులో శిక్ష అనుభవించిన పండు పడాలు చరిత్ర కూడా వెలికి తీయాలని కోరారు. అనంతరం వైస్ చాన్సలర్ ప్రొఫెషర్ కట్టమణి పత్ర సమర్పకులకు సర్టిఫికెట్లు అందజేశారు.

నేడు తెలగ కుల ఆత్మగౌరవ పాదయాత్ర

ఇచ్ఛాపురం: తెలగ కుల ఆత్మగౌరవ పాదయాత్ర ఆదివారం ఇచ్ఛాపురం నుంచి ప్రారంభించనున్నట్లు తెలగకుల ఉత్తరాంధ్ర నాయకులు పల్లంటి వెంకట రామారావు తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలగ కులస్తులకు బీసీ రిజర్వేషన్ల సాధనకు చేపట్టనున్న ఈ పాదయాత్రలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

వెంకన్నకు విశేష పూజలు



మొండేటివీధిలో ప్రత్యేక అలంకరణలో స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: గుజరాతిపేటలో ఉత్తరాంధ్ర తిరుమల కొండగా పేరుగాంచిన నారాయణ తిరుమల వేంకటేశ్వరుని ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు గురుగుబెల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో అష్టోత్తర శతనామార్చనలు జరిగాయి. వేంకటరామానుజ సేవాదళం ఆధ్వర్యంలో సాహిహక విష్ణు సహస్రనామ పారాయణ నిర్వహించారు.

● చిన్నబజారులోని దూదివారి వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారిని పూలతో అలంకరించారు. అర్చకులు రేజేటి శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో అష్టోత్తర శతనామాలతో అర్చనలు చేశారు.

● మొండేటివీధిలోని వేంకటేశ్వర స్వామికి అర్చకులు పట్నాల రామకృష్ణ శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో సుప్రభాతసేవ, అష్టోత్తర శతనామార్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణలు జరిగాయి.